ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.com/

గురువారం 15, జూన్ 2023

ఇయ్యాల్టి న్యూస్,
అంబర్ పేట, జూన్ 15:

గోల్నాక డివిజన్ బాట షోరూమ్ లైన్‌లో వాటర్ పైప్ లైన్ పగిలి మంచి నీరు వృధాగా పోతోందన్న స్థానికులు ఫిర్యాదు మేరకు కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ ఆదేశాలతో బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్ వెంటనే అక్కడికి వెళ్లి పరిశీలించారు. సమస్యని సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చిన దూసరి వెంటనే పైప్ లైన్లను దగ్గరుండి సరిచేయించారు.

నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ ఆఫీస్ ప్రారంభించిన సీఎం కేసీఆర్

2

కేపీ చౌదరి అరెస్ట్‌తో సెలబ్రిటీల్లో గుబులు..

సినీ డ్రగ్స్ తీగలాగుతున్న పోలీసులు

2

సిద్దిపేటలో టీ హబ్ ఏర్పాటు చేస్తాం : మంత్రి కేటీఆర్

2

గేరు మారింది... స్పీడు పెరిగింది..?

అంబర్ పేటలో అభివృద్ధి పరుగులు - నియోజకవర్గ వ్యాప్తంగా పనుల జోరు

ప్రేమ్‌నగర్‌లో రూ.18 లక్షలతో సీసీ రోడ్డు - పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కాలేరు కాలేరు వెంకటేశ్

ప్రేమ్ నగర్‌లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్‌తో కలసి సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 15:
అంబర్ పేట నియోజకవర్గం డెవలప్ మెంట్ విషయంలో గేరు మారింది.. స్పీడు పెరిగింది...నియోజకవర్గ వ్యాప్తంగా అంబర్ పేట, గోల్నాక, బాగ్‌అంబర్ పేట, నల్లకుంట, కాచిగూడ తదితర డివిజన్లలో ఈ జూన్ ఏదో ఓ చోట దాదాపు ప్రతి రోజూ రూ.లక్షలాది వ్యయంతో పలు అభివృద్ధి పనులు ప్రారంభమవుతున్నాయి. తాజాగా ఇయ్యాల అంబర్ పేట డివిజన్ ప్రేమ్ నగర్ లో రూ. 18 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను లోకల్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ తో కలసి ఇయ్యాల ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ ప్రారంభించారు. అనంతరం బస్తీ వాసులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజకవర్గంలో ఇక నుంచి జోరుగా అభివృద్ధి పనులు జరుగనున్నాయ అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో బీటీ, సీసీ, వీడీసీసీ రోడ్డు పనులను చేపడుతున్నట్లు చెప్పారు. కొన్ని కోట్లు ఖర్చుపెట్టి బస్తీలు, కాలనీల్లో రోడ్లను నిర్మిస్తున్నామని తెలిపారు.

రోడ్లతో పాటు మంచినీరు, డ్రైనేజీ, వర్షపునీటి పైప్‌లైన్ పనులను కూడా ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఆయా బస్తీలు, కాలనీల్లో నిర్మిస్తున్న రోడ్లను నాణ్యతతో ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో బస్తీ, కాలనీ ప్రజలు కూడా రోడ్డు పనులను పరిశీలించాలన్నారు. నాణ్యత లేకుంటే కాంట్రాక్టర్లను నిలదీయాలని చెప్పారు. అధికారులు కూడా ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తూ నాణ్యతతో జరిగేలా చూడాలని తెలిపారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. అంబర్ పేట డివిజన్ వ్యాప్తంగా ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారును సైతం అద్దంలా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, బీఆర్ఎస్ నాయకులు జాఫర్ , స్థానిక బస్తీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఆజాద్‌నగర్‌లో కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్...

సమస్యలపై ఆరా..

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 15: అంబర్‌పేట డివిజన్ ఆజాద్ నగర్ ఇయ్యాల కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ స్థానిక సమస్యలపై ఆరా తీశారు. ముఖ్యంగాలొ ఫ్రెషర్ మంచి నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు చెప్పగా..సమస్య తీవ్రతను ఆయన పరిశీలించారు. వెంటనే అధికారులతో మాట్లాడి అప్పటికప్పుడు సమస్యను పరిష్కరించారు. దీంతో పాటు ఇయ్యాల నరేంద్ర నగర్ లో కూడా డ్రైనేజీ సమస్యని పరిశీలించి సంబంధిత సిబ్బందిని పిలిపించి క్లీన్ చేయించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీఎంతో పాటు బీఆర్ఎస్ లింగారావు, మహేష్ ముదిరాజ్, సింగ జోగి శ్రీను, గుర్రం సాయికుమార్, సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

నరేంద్రనగర్‌లో సమస్య పరిశీలిస్తున్న కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 15:
రేపు 16న ఉదయం 10 గంటలకు గోల్నాక డివిజన్ నెహ్రు నగర్ లో వార్డ్ ఆఫీస్ ఓపెనింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి బస్తీ కమిటీ సభ్యులు. కాలనీ సభ్యులు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆమె కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 15: పక్షపాత వ్యాధితో బాధపడు తున్న అంబర్ పేట డివిజన్ ఎంసీ హెచ్ కాలనీ చెందిన కె. ఆశీర్వాదం ఇటీవలే ఓ దవాఖానలో ఆపరేషన్ చేయించుకున్నాడు. మంత్రి హరీశ్ రావు సిఫారసుతో సీఎం రిలీఫ్ నుండి మంజూరైన రూ. 45వేల చెక్కును ఇయ్యాల గోల్కాక కార్పొరేటర్ క్యాంపు కార్యాలయంలో బాధితుడికి బీఆర్ఎస్ సీనియర్ నేత దూసరి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు.ఈ సందర్భంగా బాధితుడు ఆశీర్వాదం .. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావు , కార్పొరేటర్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

నియోజకవర్గంలోని అభివృద్ధిపై కార్పొరేటర్ల సమీక్ష... అభివృద్ధిపై ఆరా...

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 15:
అంబర్ పేట నియోజకవర్గంలోని అభివృద్ధిపై అంబర్ పేట, గోల్నాక, నల్లకుంట, బాగ్ అంబర్ పేట, కాచిగూడ కార్పొరేటర్లు జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి , జీహెచ్ ఎంసీ ఎస్సీ అనిల్ రాజు, డిప్యూటీ కమిషనర్ వేణుగోపాల్ , డిఈ ప్రవీణ్ కుమార్ తదితర ఉన్నాధి కారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా డివిజన్ల పరిధి లోని సీసీ రహదారులు, పలు అభివృద్ధి పనులపై ఈ సమావేశంల చర్చించారు. అలాగే ప్రస్తుతు జరుగుతున్న పనుల పరుతులను వారు అడిగి తెలుసకున్నారు. వర్షాకాలం నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారుకు కార్పొరేటర్లు సూచించారు. ఈ సమావేశంలో గోల్నాక డివిజన్ దూసరి లావణ్య శ్రీనివాస్ గౌడ్ , అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ ఈ. విజయ్ కుమార్ గౌడ్ , కాచిగూడ డివిజన్ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ , బాగ్ అంబర్ పేట డివిజన్ కార్పొరేటర్ పద్మా వెంకట్ రెడ్డి , నల్లకుంట డివిజన్ కార్పొరేటర్ అమృత పాల్గొన్నారు.

పాపం..ఆలౌట్ లిక్విడ్ తాగి..

ఏడాదిన్నర పాప మృతి

అంబర్‌పేట పీఎస్ పరిధిలో ఘటన

ఇయ్యాల్టి న్యూస్, అంబర్‌పేట, జూన్ 15: దోమల నివారణకు వినియోగించే ఆలౌట్ లిక్విడ్‌ను తాగి ఏడాదిన్నర వయసుగల పాప మృతి చెందిన ఘటన అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్ స్పెక్టర్ డి.అశోక్ చెప్పిన వివరాల ఇలా ఉన్నాయి. దిల్ సుఖ్ నగర్‌కు చెందిన శ్రీకాంత్, శ్రావణి భార్యా భర్తలు.. వీరికి 18 నెలల వయసు గల శరణ్య అనే పాప ఉంది. కాగా.. ఈ నెల 10న శ్రావణి తన అమ్మ ఇళ్లయిన అంబర్ పేట మున్సిపల్ కాలనీకి బిడ్డ శరణ్యతో కలసి వచ్చింది . ఈ నెల 12న శ్రావణి ఇంటి పనుల్లో నిమగమైంది. ఏడాదిన్నర పాప శరణ్య మంచంపై ఆడుకుంటూ దోమల నివారణకు వాడే ఆలౌట్ లిక్విడ్‌ను తాగింది. కొద్దిసేపు తర్వాత పాప ఏడుస్తుండటంతో శ్రావణి వెళ్లి చూడగా పాప నోట్లోంచి లిక్విడ్ వాసన వచ్చింది. వెంటనే హుటాహుటిన రామంతాపూర్‌లోని ఓ ఆస్పత్రికి తరలించగా పాప ఆరోగ్య పరిస్థతి విషమంగా ఉందని నిలోఫర్ దవాఖానకు రిఫెర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ ఇయ్యాల గురువారం పాప మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిం చారు. చిన్నారి మరణంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. పాప మృతితో తల్లిదండ్రుల రోదనలు చూసి స్థానికులు కంటతడి పెట్టుకున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..

హైబ్రిడ్ మోడల్‌లో ఆసియాకప్..

పాక్ వేదికగా 4 మ్యాచ్‌లు

ఇయ్యాల్టి న్యూస్, స్పోర్ట్స్, జూన్ 15: ఆసియా కప్ క్రికెట్ టోర్నీ ని ఈ సారి హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించనున్నారు. టోర్నీ షెడ్యూల్‌ను ఆసియా క్రికెట్ మండలి రిలీజ్ చేసింది. ఆగస్టు 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 17 వరకు ఆ టోర్నీ జరగనున్నది. ఇండియా, పాక్, శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్, నేపాల్ జట్లు ఈ టోర్నీలో పాల్గొంటాయి. మొత్తం 13 వన్డే మ్యాచ్‌లు జరగనున్నాయి. హైబ్రిడ్ మోడల్‌లో భాగంగా నాలుగు మ్యాచ్‌లను పాకిస్థాన్‌లో, మిగితా 9 మ్యాచ్‌లను శ్రీలంకలో నిర్వహించనున్నారు. నిజానికి పాకిస్థాన్‌లో ఆసియా కప్ మ్యాచ్‌లను నిర్వహించే అంశంపై అనుమానాలు ఉండేవి. అయితే కొత్త మోడల్‌కు ఆమోదం దక్కడంతో.. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఆసియా కప్ మ్యాచ్‌లు పాక్‌లో జరగనున్నాయి. 2023 ఆసియా కప్‌లో రెండు గ్రూపులు ఉండనున్నాయి. టాప్ రెండు జట్లు సూపర్ ఫోర్ స్టేజ్‌కు వెళ్తాయి. ఆసియా కప్

వేదికల గురించి బీసీసీఐ, పీసీబీ మధ్య వివాదం చెలరేగింది. పాక్‌కు తమ జట్టును పంపబోమని బీసీసీఐ ఇటీవల పేర్కొన్నది. దీంతో రంగంలోకి దిగిన ఏసీసీ కొత్త మోడల్‌కు ఓకే చెప్పింది.

నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ ఆఫీస్

ప్రారంభించిన సీఎం కేసీఆర్

ఇయ్యాల్టి న్యూస్, నాగ్‌పూర్, జూన్ 15: మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ఆ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇయ్యాల మధ్యాహ్నం ప్రారంభించారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పార్టీ జెండాను కేసీఆర్ ఆవిష్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పార్టీ ఆఫీసులోకి ప్రవేశించారు. కార్యాలయంలో లోపల నిర్వహించిన అమ్మవారి పూజలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్‌ను వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం నాగ్‌పూర్ జిల్లా అధ్యక్షుడు జ్ఞానేష్ వాకోడ్కర్‌ను కుర్చీలో కూర్చోబెట్టారు కేసీఆర్.

దేశం మారాల్సిన సమయం వచ్చేసిందని .. ఆలోచన తీరు మారకపోతే ఎన్నికలు ఎన్ని వచ్చినా ఎలాంటి మార్పురాదు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీని ప్రారంభించిన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

లక్ష్యం లేని దేశం ఎక్కడకు వెళ్తోంది..? అని కేసీఆర్ ప్రశ్నించారు. ఈ విషయం ఆలోచిస్తే నాకు భయమేస్తోంది. జనాభా విషయంలో మనం చైనాను కూడా దాటేశాం. దేశంలో ఎలాగైనా ఎన్నికల్లో గెలవడం

లక్ష్యంగా మారింది. ఎన్నికల రాజకీయతంత్రంలో దేశం చిక్కుకుపోయింది.

ప్రతి ఎన్నికలోనూ నేతలు కాదు.. జనాలు గెలవాలి. ఎన్నికల్లో జనం గెలిస్తే సమాజమే మారుతుంది. జనం చంద్రుడు, నక్షత్రాలు కోరడం లేదు.. నీళ్లు ఇవ్వమని కోరుతున్నారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

సిద్దిపేటలో టీ హబ్

ఏర్పాటు చేస్తాం : మంత్రి కేటీఆర్

ఇయ్యాల్టి న్యూస్, సిద్ధిపేట, జూన్ 15: ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీని విస్తరించి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్న రాష్ట్ర ప్రభుత్వం.. అనేక జిల్లా కేంద్రాల్లో సకల వసతులతో ఐటీ టవర్లను నిర్మించి కంపెనీలను ఆహ్వానిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా సిద్దిపేట పట్టణ శివారులోని నాగులబండ వద్ద రాజీవ్ రహదారిని ఆనుకొని నిర్మించిన ఐటీ టవర్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీశ్‌రావు.. ఐటీ మినిస్టర్ కేటీఆర్‌తో కలిసి ఇయ్యా ప్రారంభించారు.

ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు. కలలోనైనా సిద్దిపేటకు ఐటీ హబ్ వస్తుందని అనుకున్నామా..?

రాష్ట్రమే రాకపోతే సిద్దిపేట జిల్లా అయ్యేదా..? సిద్దిపేటకు సీఎం కేసీఆర్ బలమైన పునాది వేశారు. తెలంగాణకు ఆయువుపట్టు సిద్దిపేట గడ్డ. ఐటీ టవర్ ప్రారంభంతో సిద్దిపేటలో 1500 మందికి ఉపాధి వచ్చింది. సిద్దిపేటకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తాం. ఐటీ టవర్ ప్రారంభం రోజునే సంస్థలు వచ్చి ఉద్యోగాలు ఇవ్వడం చాలా గొప్ప పరిణామం. ఐటీ హబ్‌కు మరిన్ని నిధులు మంజూరు చేసి విస్తరిస్తాం.

సిద్దిపేటలో టీ హబ్ ఏర్పాటు చేస్తాం. 2014లో రాష్ట్రం ఏర్పడిన నాడు రాష్ట్రంలో ఐటీ ఎగుమతులు కేవలం రూ. 56 వేల కోట్లు మాత్రమే. ఇవాళ రూ. 2.41 లక్షల కోట్ల ఐటీ ఎగుమతులకు చేరుకున్నామని కేటీఆర్ తెలిపారు.

బోనాల ఉత్సవాలకు సర్కార్ ఏర్పాట్లు

- మంత్రి తలసాని

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15: సికింద్రాబాద్ మహాంకాళి బోనాల జాతరకు ప్రభుత్వం తరుపున అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ వెల్లడించారు. సికింద్రాబాద్ మహాంకాళి ఆలయం వద్ద వచ్చే నెల 9,10వ తేదీల్లో నిర్వహించనున్న బోనాల ఉత్సవాల సందర్భంగా అధికారులు, స్థానికులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. బోనాలజాతరకు లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశముందని అన్నారు. ఇందుకు అవసరమయ్యే అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఏట ఆషాఢమాసంలో నిర్వహించే బోనాల ఉత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించాలని 60 సంవత్సరాలుగా ప్రజల నుంచి ఉన్న డిమాండ్ అని అన్నారు. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ బోనాల పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటించారని తెలిపారు.ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చిస్తుందని వెల్లడించారు. ప్రస్తుతం పండుగ నిర్వహణకు రూ.15 కోట్లను మంజూరు చేసిందన్నారు. ప్రైవేట్ ఆలయాల నిర్వహకులు కూడా ఈ ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం నిధులు అందజేస్తుందని వివరించారు. బోనాల ఉత్సవాల సందర్భంగా పలు స్వచ్ఛంద సేవా సంస్థలు దక్కన్ మానవసేవా సమితి, ఆర్యసమాజ్,స్కౌట్స్ అండ్ గైడ్స్ సభ్యులు సేవలను అందించనున్నారని తెలిపారు.

బయట కొస్తవా... మమ్మల్నే రమ్మంటావా...

గరిగంటి రమేశ్ ఇంటి ముట్టడి

దళిత బంధు విషమంలో ఆరోపణలపై దళిత సంఘాల ఫైర్

ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జూన్ 15: అంబర్ పేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ దళిత బంధు పథకం లబ్ధిదారుల వద్ద నుంచి రూ.3 లక్షల వసూలు చేశాడని అదే పార్టీకి చెందిన నాయకులు గరిగంటి రమేశ్ ప్రెస్ మీట్ పెట్టి మరీ ఆరోపించాడు. దీంతో దళిత సంఘాల నాయకులు ఇయ్యాల నల్లకుంటలోని గరిగంటి రమేశ్ ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా దళిత ద్రోహి గరిగంటి అంటూ నినాదాలు చేశారు. మూడు లక్షలు తీసుకున్నట్లు చేసిన ఆరోపణలు నిరూపించాలని వారు డిమాండ్ చేశారు.గరిగంటి రమేష్ బయటకు వస్తావా.....లేకపోతే మేము ఇంట్లోకి రావాలా అంటూ ధర్నాకు దిగారు.ఈ విషయం తెలుసుకున్న నల్లకుంట పోలీసులు హుటాహుటిన గరిగంటి ఇంటికి చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ధర్నా కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పులిజాలగెల్వయ్య, ఆర్ కే బాబు, భూపతి లక్ష్మణ్, రెడ్డపాక రాము, కన్వేటి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు బీ-టీంగా కాంగ్రెస్.. బండి సంజయ్‌ను మార్చేది లేదు.. తరుణ్ చుగ్

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15: అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో

తెలంగాణలో పాగా వేసేందుకు బీజేపీ అధిష్టానం ఇప్పటికే సన్నాహాలను ప్రారంభించింది. దీనిలో భాగంగా అగ్రనేతలు తెలంగాణలో వరుస పర్యటనలకు రెడీ అవుతున్నారు. ఈనెల 25న బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా తెలంగాణలో పర్యటించనున్నట్లు టీబీజేపీ ఇంచార్జ్ తరుణ్ చుగ్ తెలిపారు. నాగర్ కర్నూల్ లో జరిగే భారీ బహిరంగ సభలో నడ్డా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. మీడియాతో మాట్లాడిన తరుణ్ చుగ్.. అతి త్వరలో అమిత్ షా పర్యటన కూడా ఖరారు కానున్నట్లు తెలిపారు. వాయిదా పడిన పర్యటనను ఖమ్మంలోనే కొనసాగించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని మారుస్తున్నారన్న వార్తలపై స్పందించిన తరుణ్ చుగ్.. బండి సంజయ్ ని మార్చేది లేదని బిజెపి జాతీయ నాయకత్వం స్పష్టత ఇచ్చినట్లు తెలిపారు. నేతలంతా సమిష్టిగా కలిసి ఎన్నికల సమరంలో ఉంటారని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ తరుణ్ చుగ్ పేర్కొన్నారు. పార్టీలో ముఖ్య నేతలు అందరికీ కీలకమైన బాధ్యతలు ఉంటాయని.. రాష్ట్ర నాయకత్వం సమిష్టిగానే పనిచేస్తుందని తెలిపారు.బీజేపీ ఎదుగుదలను చూసి ఓర్వలేక సామాజిక మాధ్యమాల్లో కొందరు దుష్ప్రచారం చేస్తున్నట్లు విమర్శించారు.

బిజెపి, బీఆర్ఎస్ మధ్య రహస్య ఒప్పందాలు ఉన్నాయన్నడం అభూత కల్పనంటూ పేర్కొన్నారు. బీహార్ సీఎం నితీష్ నెతృత్వంలోని విపక్షాల భేటీకి కాంగ్రెస్ తో పాటు కేసీఆర్ కూడా హాజరవుతున్నారని.. దీనికి రేవంత్ రెడ్డి ఏం సమాధానం చెబుతారంటూ పేర్కొన్నారు.

టీఎస్ లాసెట్, పీజీ ఎల్‌సెట్ ఫలితాలు విడుదల

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15: టీఎస్ లాసెట్, పీజీ ఎల్‌సెట్-2023 ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి గురువారం మధ్యాహ్నం విడుదల చేశారు. లాసెట్(మూడేళ్ల ఎల్ఎల్‌బీ)లో 78.59 శాతం ఉత్తీర్ణత, లాసెట్(ఐదేండ్ల ఎల్ఎల్‌బీ)లో 80.21 శాత్తం ఉత్తీర్ణత, పీజీ ఎల్‌సెట్(ఎల్ఎల్ఎం)లో 94.36 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వెల్లడించారు. లాసెట్ ఫలితాల కోసం https://lawcet.tsche.ac.in అనే వెబ్‌సైట్‌ను లాగిన్ అవొచ్చు. టీఎస్ లాసెట్, పీజీ లాసెట్ ప్రవేశ పరీక్ష మే 25వ తేదీన మూడు సెషన్లలో నిర్వహించిన సంగతి తెలిసిందే.

మరో వివాదంలో మంత్రి మల్లన్న...?

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15: మంత్రి మల్లారెడ్డి మరో వివాదంలో చిక్కుకున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా తూంకుంట మున్సిపాలిటీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో మల్లన్న గుడి నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. అయితే అక్కడ ఇదివరకే వెంకటేశ్వరస్వామి ఆలయం ఉంది. దీంతో ఈ ఆలయ ట్రస్టు కుటుంబ సభ్యులు మంత్రి మల్లారెడ్డికి వ్యతిరేకంగా నిరసనకు దిగారు. తూంకుంటలో ఇది వరకే వెంకటేశ్వర

స్వామి ఆలయం ఉండగా..ఈ ఆలయ పరిధిలో అనేక దేవాలయాలు ఉన్నాయని..అయినా మరో ఆలయం ఎందుకు నిర్మిస్తున్నారంటూ మండిపడ్డారు. మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపనకు సంబంధించిన కార్యక్రమాన్ని వీడియో తీస్తుండగా.. బీఆర్ఎస్ నాయకులు బలవంతంగా ఫోన్ లాక్కోవడంతో వివాదం మరింత తీవ్రమైంది. అలాగే బీజేపీ రాష్ట్ర యువమోర్చా అధికార ప్రతినిధి రవీందర్ గౌడ్ సైతం దేవాలయ భూములు కబ్జాకు గురవుతున్నా.. పాలకులు ఏం చేస్తున్నారంటూ ఆందోళన దిగారు. నిరసనలు, ఆందోళనల మధ్య మంత్రి మల్లారెడ్డి హడావిడిగా కొబ్బరికాయ కొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయారు.

కేపీ చౌదరి అరెస్ట్‌తో సెలబ్రిటీల్లో గుబులు..

సినీ డ్రగ్స్ తీగలాగుతున్న పోలీసులు

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూన్ 15: తెలుగు చిత్ర పరిశ్రమలో తీగలాగితే డ్రగ్స్ డొంక కదులుతోంది. సూపర్‌స్టార్ రజనీకాంత్ కబాలి తెలుగు హక్కులను కొనుగోలు చేసిన ప్రముఖ నిర్మాత కెపి చౌదరిని డ్రగ్ ట్రాఫికింగ్ విచారణలో సరికొత్త విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. సంబంధించి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. చౌదరిని సైబరాబాద్ పోలీసులు జైలుకు తరలించారు. అతని వద్ద కొకైన్ కూడా దొరికింది. కేపీ చౌదరి గత కొన్ని నెలలుగా గోవాలో నివాసం ఉంటున్నారు. మాదక ద్రవ్యాల వ్యాపారంతో అతడి ప్రమేయం ఉన్నట్లు తెలుసుకున్న హైదరాబాద్ పోలీసులు ఆ బంధంపై ఆరా తీస్తున్నారు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకుని కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబంధించి ఇంకా కొన్ని తెలియాల్సి ఉంది.

డ్రగ్ రాకెట్‌పై తెలంగాణ ఎక్సైజ్ శాఖ,పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఇక డ్రగ్ మాఫియా ఖేల్ కతమనుకుంటే గోవా- టు హైదరాబాద్.. హైదరాబాద్ టు గోవా.. డ్రగ్ రాకెట్ మళ్లీ గుప్పుమంది. కబాలి నిర్మాత కెపి చౌదరిని డ్రగ్ అరెస్ట్‌తో తెర మీదకు సినీ డ్రగ్స్ లింక్స్. కేపి చౌదరి అరెస్ట్‌తో పలువురు సెలబ్రిటీల్లో గుబులు మొదలైంది.

కేపీ చౌదరి నుంచి మొత్తం 4 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఈ 4 ఫోన్ల నుంచి కాల్ డేటాను సేకరిస్తున్నారు. కే పి చౌదరి నిర్వహించిన పార్టీలకు హాజరయ్యిన సెలెబ్రిటీల లిస్ట్ తయారు చేస్తున్నారు పోలీసులు.

రాకేష్ రోషన్ అరెస్ట్‌తో టాలీవుడ్ లింకులు వెలుగు చూస్తున్నాయి. రాకేష్ రోషన్ వాట్సప్‌లో కేపీ చౌదరి పేరును గుర్తించారు పోలీసులు. కేపీ చౌదరి వాట్సప్, కాల్ డేటాను తీస్తున్నా సైబరాబాద్ పోలీసులు.

కేపి చౌదరి 4 మొబైల్స్‌తో పాటు గతంలో పోలీసులు అరెస్ట్ చేసిన వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్న 5 మొబైల్స్ ను విశ్లేషిస్తున్నారు. మొత్తం 9

సెల్ ఫోన్ ల డేటా ద్వారా డ్రగ్స్ ముఠాతో సెలబ్రిటీల లింకులను బయటికి తీయనున్నారు. డ్రగ్స్ కింగ్ పిన్ గాబ్రియేల్ కోసం కొనసాగుతోంది పోలీసుల వేట. గోవాలో గాబ్రియేల్ నుంచి డ్రగ్స్ తీసుకున్న 9 మంది నగర వాసులను గుర్తించే పనిలో ఉన్నారు.

బిపర్‌జాయ్ ఫోటోలు షేర్ చేసిన ఆస్ట్రోనాట్..

ఇయ్యాల్టి న్యూస్, వెదర్, జూన్ 15: బిపర్‌జాయ్ తుఫాన్ ఇయ్యాల గుజరాత్ తీరం దాటనున్నది. ఇప్పటికే 74 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అయితే అతి తీవ్ర తుఫాన్‌గా మారిన బిపర్‌జాయ్‌ని అంతరిక్ష కేంద్రం నుంచి ఫోటోలు తీశాడు ఓ ఆస్ట్రోనాట్. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు చెందిన వ్యోమగామి సుల్తాన్ అల్ నెయిది స్పేస్ స్టేషన్ నుంచి ఆ ఫోటోలను తీశాడు. తన ట్విట్టర్ అకౌంట్‌లో ఆయన ఆ తుఫాన్ ఫోటోలను అప్‌లోడ్ చేశాడు. అంతకుముందు ఆయన తన అకౌంట్‌లో బిపర్‌జాయ్ వీడియోను కూడా పోస్టు చేశాడు.

పెండ్లి టైంల స్కూటీపై

పెండ్లి పిల్ల రిల్స్..

బంపర్ రివార్డు ప్రకటించిన పోలీసులు..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15: ఈ రోజుల్లో రీల్స్ మేకింగ్ క్రేజ్ యువ తరానికి పెద్ద పిచ్చిగా మారింది.. ఇక్కడ కూడా ఒక యువతి అలాంటి పిచ్చిలోనే పెళ్లికూతరి గెటప్‌లోనే రిల్స్ వెంట పరుగులు పెట్టింది. తన పెళ్లి రోజున వెడ్డింగ్ డ్రెస్ వేసుకుని స్కూటీపై హ్యాపీ రైడింగ్‌కి బయల్దేరింది. అయితే ఈ పెళ్లికూతురు హెల్మెట్ ధరించకపోవడంతో విషయం వివాదంగా మారింది. ఈ వీడియోను షేర్ చేస్తూ ఢిల్లీ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. మీరు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేకాకుండా ఆమెకు జరిమానా విధించినట్లు పోలీసులు షేర్ చేసిన వీడియోలో చూడవచ్చు. ఈ వీడియోను షేర్ చేస్తూ ఢిల్లీ పోలీసులు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించారు. అదనంగా, మీరు

నిబంధనలను ఉల్లంఘిస్తే, మీరు దుష్ప్రభావాలను ఎదుర్కోవలసి ఉంటుంది. అంతేకాకుండా ఆమెకు జరిమానా విధించినట్లు పోలీసులు షేర్ చేసిన వీడియోలో వెల్లడించారు.

పార్లమెంట్ హౌజ్‌లోనే

ప్రైవేట్ పార్ట్స్ టచ్.. ఎక్కడ.. ఏందీ..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15: ఆస్ట్రేలియాకు చెందిన మహిళా సేనేటర్ లిడియా థోర్ప్ సంచలన ఆరోపణలు చేశారు. పార్లమెంట్ హౌజ్‌లోనే ఓ సీనియర్ సేనేటర్ తనలో అసభ్యకరంగా ప్రవర్తించినట్లు ఆమె ఆరోపించారు. సురక్షితమైన పని ప్రదేశం కావాలని ఆమె తన ప్రసంగంలో తెలిపారు. పార్లమెంట్‌లో సేనేటర్ థోర్ప్ మాట్లాడుతూ.. తానేమీ చట్టపరమైన చర్యలు కోరడం లేదని, లేదా పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదని, ఇలాంటి ప్రవర్తన ఉన్న వ్యక్తి కూడా ఎవరూ లేరని ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారు.

పార్లమెంట్ హౌజ్‌లోనే లైంగికపరమైన వ్యాఖ్యలను ఎదుర్కోవాల్సి వచ్చిందని, కొందరు వ్యక్తులు తనను అనుచితంగా టచ్ చేసినట్లు ఆమె తెలిపారు. ఓ సేనేటర్ తనను పార్లమెంట్ హౌజ్‌లోనే వెంబడించారని, సాక్ష్యులు.. కెమెరాలు లేని చోట అతను అసభ్యకర రీతిలో తనను తాకినట్లు ఆమె పేర్కొన్నారు. లిబరల్ పార్టీ సేనేటర్ డేవిడ్ వాన్ తనను వేధించినట్లు ఆమె ఆరోపించారు. కానీ వాన్ మాత్రం ఆ ఆరోపణలను ఖండించారు.

దుబాయ్‌లో అమ్మకానికి ఇల్లు జస్ట్

1675 కోట్లేనట...

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15: దుబాయ్‌లో ఒక అందమైన ఇల్లు అమ్మకానికి వచ్చింది. ఆ ఇంటి ధర అత్యంత ఖరీదు పలుకుతోంది. రూ. 1,675 కోట్లకు ఆ ఇంటిని అమ్మకానికి పెట్టారు. ఇంత ఖరీదైన ఆ ఇల్లు ఎలా ఉంటుంది. దాని ప్రత్యేకతలు ఏంటీ..? ఈ ఇల్లు ఎలాంటి సదుపాయాలను కలిగి ఉంటుందనే సందేహం ప్రతి ఒక్కరిలోనూ వస్తుంది. అయితే మీకా సందేహమే వద్దు. ఎందుకంటే అది ఇల్లు కాదు.. ఇంద్రభవనమనే చెప్పాలి. దుబాయ్ లో మార్బుల్ ప్యాలెస్ అని పిలవబడే ఈ ఇల్లు ఇటాలియన్ రాళ్లతో, దాదాపు 7,00,000 బంగారు రేకులను ఉపయోగించి అలంకరించారు. ఇందులో 5 బెడ్‌రూమ్‌లు, 19 బాత్‌రూమ్‌లు, 15 కార్ గ్యారేజ్, ఇండోర్, అవుట్‌డోర్ స్విమ్మింగ్ పూల్, 70,00,000 లీటర్ల సామర్థ్యం గల కోరల్ రీఫ్ అక్వేరియం, ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఈ పాలరాతి ప్యాలెస్ నిర్మించడానికి సుమారు 12 సంవత్సరాలు పట్టింది. 2018 నాటికి ఇది పూర్తయింది. ప్రస్తుతం అమ్మకానికి వచ్చింది. దాని యజమాని, స్థానిక ప్రాపర్టీ డెవలపర్. అతని పేరును వెల్లడించడానికి ఇష్టపడలేదు.



Lukshabitatsorbi వద్ద బ్రోకర్ అయిన కునాల్ సింగ్ మాట్లాడుతూ, 'ఇది అందరికీ నచ్చే విధంగా, జీవన శైలిలో నిర్మించిన ఇల్లు కాదు. కొనుగోలుదారులు దీన్ని ఇష్టపడతారని లేదా ద్వేషిస్తారన్నది కూడా మాకు తెలుసు. ప్రపంచం మొత్తం మీద ఐదు నుంచి పది మందికి మాత్రమే కొనుగోలు చేసే సామర్థ్యం ఉందని ఆయన స్పష్టం చేశారు.

వంటనూనె ధరలపై .. మోదీ ప్రభుత్వం సంచలన నిర్ణయం

ఇయ్యాల్టి న్యూస్, ఢిల్లీ , జూన్ 15: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిన్న బుధవారం అర్ధరాత్రి సంచలన నిర్ణయం తీసుకుంది. ఆహార ద్రవ్యోల్బణాన్ని నిరోధించేందుకు రిఫైన్డ్ సోయాబీన్ ఆయిల్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ దిగుమతులపై సుంకాలను తగ్గించింది. ఈ రెండు నూనెలపైనా దిగుమతి సుంకాన్ని 17.5 శాతం నుంచి 12.5 శాతానికి తగ్గించింది. దీంతో వినియోగదారులకు కూడా ధరలు తగ్గే అవకాశం ఉంది. అయితే ట్రేడర్ల స్పందన వేరే విధంగా ఉంది. ప్రభుత్వం కేవలం సెంటిమెంట్ కోసమే ఈ చర్య తీసుకుందని, క్షేత్ర స్థాయిలో దీని ప్రభావం పెద్దగా ఉండదని చెప్తున్నారు. మన దేశం రిఫైన్డ్ సోయాబీన్, రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌లను అరుదుగా దిగుమతి చేసుకుంటుందని చెప్తున్నారు. వీటిని ముడి రూపంలోనే దిగుమతి చేసుకుని, భారత దేశంలోనే రిఫైన్ చేస్తారని చెప్తున్నారు. క్రూడ్ సోయాబీన్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్, పామాయిల్‌లపై దిగుమతి సుంకం దాదాపు 5.50 శాతం. దేశీయంగా, అంతర్జాతీయంగా కొద్ది నెలలుగా వంట నూనెల ధరలు తగ్గిపోయాయని, సుంకాలను పెంచాలని మార్కెట్ వర్గాలు కోరుతున్నాయి. కానీ ప్రభుత్వం ఈ సుంకాలను తగ్గించింది. ఎన్నికల ఏడాది కావడంతో ఆహార ద్రవ్యోల్బణంపై ప్రభుత్వం దృష్టి సారించిందని ట్రేడర్లు అంటున్నారు. ఎల్‌నినో సంవత్సరం కావడంతో 2023లో నైరుతి రుతుపవనాలపై ఆందోళన ఉందని అంటున్నారు. వంట నూనెల ధరలు అదుపులో ఉండాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్తున్నారు. సుంకాల తగ్గింపు వల్ల తాత్కాలికంగా సెంటిమెంటల్ ప్రభావం ఉండవచ్చునని చెప్తున్నారు.

మిస్టరీ డెత్...

నాలుగు రోజులుగా కుళ్లిన శవాల మధ్య పాపం నవజాత శిశువు..

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15: ఆ ఇంట్లో ఇద్దరు దంపతులు మూడు రోజులుగా విగతజీవులుగా పడి ఉన్నా ఎవరూ గమనించలేదు. ముక్కుపుటాలు పగిలిపోయేంత దుర్వాసన రావడంతో పోలీసులకు సమాచారం. తలుపులు తెరచిచూడగా శవాల మధ్యలో కేవలం రోజుల వయసున్న పసిబిడ్డ సజీవంగా ఉండటం చూసి అంతా షాక్‌కు గురయ్యారు. ఈ విషాద ఘటన జూన్ 13న ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌లో వెలుగుచూసింది. నాగల్ జిల్లా సహరాన్?పుర్‌కు చెందిన కాసిఫ్ అనే వ్యక్తి ఆనమ్ అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. వీరిద్దరూ టర్నర్? రోడ్డు %జ%-13లోని సొహైల్?అనే వ్యక్తి ఇంట్లో నాలుగు నెలలుగా అద్దెకు ఉంటున్నారు. గర్భవతైన ఆనమ్ జూన్ 9న ఓ ప్రైవేటు ఆసుపత్రిలో పండంటి మగ శిశువుకు జన్మనిచ్చింది. అదే రోజు సాయంత్రం ఆనమ్?ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వచ్చింది. అప్పటి నుంచి నుంచి ఆ ఇల్లు బయటి నుంచి తాళం

వేసి ఉంది. సరిగ్గా నాలుగో రోజున తర్వాత ఆ ఇంటి నుంచి భరించలేనంత దుర్వాసన వచ్చింది. మృతుడి మొదటి భార్య నుస్రత్ సమాచారం మేరకు సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు తలుపులు పగలగొట్టి చూడగా ఆనమ్, ఆమె భర్త కుళ్లిన స్థితిలో విగత జీవులుగా పడి ఉన్నారు. మృతదేహాల పక్కనే నాలుగు రోజుల పసిబిడ్డ సజీవంగా ఉంది. పోలీసులు రెండు మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. భార్యభర్తలిరువురు ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. నుస్రత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని, దర్యాప్తులో పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులు తెలిపారు. చిన్నారిని ఆసుపత్రికి తీసుకొచ్చే సమయానికి స్పృహలోనే ఉన్నాడని వైద్యులు తెలిపారు. ఐతే శరీరంపై చాలా పురుగులున్నాయని, ప్రస్తుతం చిన్నారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. ఐతే మూడు రోజులుగా తల్లిపాలు కూడా లేకుండా పిల్లవాడు ఆరోగ్యంగా ఎలా ఉన్నాడనే విషయం అంతుచిక్కడంలేదని చిన్నారికి వైద్యం చేస్తోన్న డాక్టర్ ధనుంజయ్ అనుమానం వ్యక్తం చేశాడు.

కోర్టు బోనులో ట్రంప్...

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15: చట్టాన్ని ఉల్లంఘించానని తనపై దాఖలైన కేసులను కొట్టివేయాలని, ఇందులో తన తప్పేమీ లేదని అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. అధికార రహస్య పత్రాలను నిబంధనలకు విరుద్ధంగా తన వద్ద ఉంచుకున్నారన్న కేసులో మయామీలోని ఫెడరల్ కోర్టులో లొంగిపోయిన ట్రంప్ ఫెడరల్ క్రిమినల్ చార్జి కింద కేసు ఎదుర్కొంటున్న మొదటి మాజీ అధ్యక్షుడిగా నిలిచారు. అమెరికా అధ్యక్షుడిగా తన పదవీకాలం ముగిసిన తర్వాత వాటిని అప్పగించకుండా అధికార రహస్య పత్రాలను ఉద్దేశపూర్వకంగానే తన ఆధీనంలో ఉంచుకుని చట్టాన్ని ఉల్లంఘించారని, ఎన్నో రహస్య పత్రాలను బాహాటంగా ఉంచడం వల్ల దేశ రక్షణకు ముప్పు ఏర్పడే ప్రమాదముందని ట్రంప్‌పై ఫెడరల్ కోర్టు ప్రాసిక్యూటర్లు ఆరోపణలు చేశారు. ఈ కేసులో ట్రంప్ తప్పేమీ లేదని ట్రంప్ తరపు న్యాయవాదులు న్యాయమూర్తికి తెలిపారు.

అయితే ఈ కేసుతో సంబంధం ఉన్న సాక్షులకు గానీ, ఫిర్యాదుదారులతో గానీ ట్రంప్ సంబంధ బాంధవ్యాలు నెరపరాదని జడ్జి జోనాథన్ గుడ్‌మన్ ఆదేశించారు.

నీకు దండం పెట్టాల్సిందే.. చీరలో యువతి స్టంట్..

చూస్తే హ్యాట్సాఫ్ అనాల్సిందే.....

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15: సోషల్ మీడియా అందుబాటులోకి వచ్చిన దగ్గర నుంచి ఇంటర్నెట్ వాడకం బాగా పెరిగిపోయింది. చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు అందరూ కూడా ఇన్‌స్టా, ట్విట్టర్ అని.. ప్రతీ సోషల్ మీడియా అకౌంట్లలోనూ తమ ప్రతిభను నిరూపించుకునేందుకు వివిధ రకాల స్టంట్స్ చేస్తున్నారు. ఈ మధ్యకాలంలో యువత అయితే లైకులు, వ్యూస్, ఫాలోవర్స్‌ను పెంచుకునేందుకు ప్రాణాలకు తెగించి మరీ రిస్కీ స్టంట్స్ చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో కోకొల్లలు. అయితే స్టంట్స్ అనేవి పిల్లల ఆట కాదు.. చాలా రిస్క్‌తో కూడుకున్నవి. దానికోసం చాలా ప్రాక్టీస్ ఉండాల్సిందే. ఇటీవల ఓ యువతి చేసిన స్టంట్ చూసి నెటిజన్లు తెగ ఫిదా అవుతున్నారు. మరి లేట్ ఎందుకు మీరూ చూసేయండి.

స్కూటీ వెనుక సీటుపై ఎర్ర చీర కట్టుకున్న ఓ అమ్మాయి కళ్లకు గంతలు కట్టుకుని నిల్చున్నట్లు వీడియోలో చూడవచ్చు. తడుముకోకుండా వెంటనే ఓ బ్యాక్‌ఫ్లిప్ చేసి.. కూల్‌గా నేలపై నిలబడుతుంది. రివర్స్‌లో ఆమె చేసిన స్టంట్ చూసి అందరూ ఫిదా అయ్యారు. కాగా, ఈ వీడియోను shalugymnast అనే ఇన్‌స్టా యూజర్ సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. ఆ యువతి స్టంట్ చూసిన నెటిజన్లు.. అమ్మాయి ధైర్యానికి హ్యాట్సాఫ్ చెబుతున్నారు. ఈ వీడియోకు లక్షల్లో వ్యూస్ వచ్చిపడుతున్నాయ్.

పెండ్లింట చియ్యకూర తెచ్చిన పంచాయితీ ...

పెండ్లి పిల్ల ఇచ్చిన ట్విస్ట్‌కు అంతా షాక్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూన్ 15: పెండ్లి విందులో మటన్ కూర వేయలేదని మగ పెళ్లి వారు హల్‌చల్ చేశారు. ఆడపెళ్లివారిని ముప్పుతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించారు. చేసేదిలేక రాత్రి వేళ ఆడపెళ్లివారు రెస్టారెంట్లన్నీ తిరిగి మటన్ తెచ్చిమరీ వడ్డించారు. దీంతో గొడవ సర్దుమనిగిందనే అనుకన్నారంత. ఐతే ఆ తర్వాత వధువు ఇచ్చిన ట్విస్ట్‌కి మగపెళ్లివారికి ఫ్యూజులు ఎగిరిపోయాయి. ఈ వింత ఘటన ఒడిశాలో చోటుచేసుకుంది.

ఒడిశాలోని సంబల్‌పూర్‌కు చెందిన యువతి, సుందర్‌గడ్‌కు చెందిన యువకుడికి పెద్దలు పెళ్లి నిశ్చయం చేశారు. పెళ్లి రోజు కూడా రానే వచ్చింది. వధువు తరపువారు ఎంతో శ్రద్ధగా పెళ్లి విందులో రకరకాల వంటకాలు సిద్ధం చేసి పెట్టారు. వెజిటేరియన్, నాన్ వెజిటేరియన్ వేర్వేరుగా ఏర్పాటు చేశారు. అప్పుడే వచ్చిన పెళ్లి కొడుకు కుటుంబం పెళ్లి వేదిక వద్దకు చేరుకుంది. ఇక పెళ్లికి వచ్చిన వారంతా భోజనానికి ఎగబడ్డారు. మటన్ కూర ఉండటంతో అందరూ ఆవురావురమని తిన్నారు. చివరలో ఓ ఐదారుగురికి మాత్రం మటన్ ముక్క దక్కలేదు. దీంతో తమకు మటన్ తీసుకురావాలని వరుడు తరపు బంధువులు డిమాండ్ చేశారు. లేదంటే పెళ్లి రద్దు చేస్తామంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. దీంతో చేసేది లేక ఆడపెళ్లివారు రాత్రికిరాత్రే సమీప రెస్టారెంట్ నుంచి మటన్ తీసుకువచ్చి

వారికి వడ్డించి తృప్తి పరిచారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా తర్వాతే అసలు ట్విస్ట్ మొదలైంది. ఈ మటన్ గోల తెలుసుకున్న పెళ్లి కూతురు.. కేవలం మటన్ లేదని తన తల్లిదండ్రులను అవమానించారని ఏకంగా పెళ్లినే రద్దు చేసింది. వరుడు కాళ్లవేళ్లాపడ్డా వధువు కనికరించలేదు. జరిగిన దానికి క్షమాపణలు కూడా చెప్పుకున్నారు. ఐనా వధువు పెళ్లికి ససేమిరా అంది. దీంతో పెళ్లి ఆగిపోయింది. మగపెళ్లి వారి అహంకారాన్ని సరైన గుణపాఠం చెప్పిందంటూ పలువురు వధువు చేసిన పనిని ప్రశంసిస్తున్నారు.

ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దు.. ఎన్డీఆర్ఎఫ్

ఇయ్యాల్టి న్యూస్, వెదర్ , జూన్ 15: బిపర్ జాయ్ తుపాన్ గుజరాత్ తీరాన్ని వణికిస్తోంది. తుపాన్ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావద్దని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను పాటించాలని ఎన్డీఆర్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ నిఖిల్ ముధోల్కర్ విజ్ఞప్తి చేశారు. బిపర్ జాయ్ తుపాన్ ప్రభావంతో ప్రస్తుతం తీర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయని చెప్పారు. తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో పరిస్థితి సమీక్షిస్తున్నామని, ఆయా ప్రాంతాల్లో సైనిక బలగాలను మోహరించామని తెలిపారు.

ఇయ్యాల్టి NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.com/

కొంగొత్త అందాల సుమబాల..

లంగావోణిలో మెరిసిపోతున్న శ్రీలీల

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15: ప్రస్తుతం తారాపథంలో దూసుకుపోతున్నది అచ్చ తెలుగు అందం శ్రీలీల. అరంగేట్రం చేసిన అనతికాలంలోనే అగ్ర నాయికల్లో ఒకరిగా పేరు తెచ్చుకుంది. యువతరంలో ఈ భామకు తిరుగులేని ఫాలోయింగ్ ఉంది. ప్రస్తుతం శ్రీలీల తెలుగులో ఆరు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. బుధవారం ఈ ముద్దుగుమ్మ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె నటిస్తున్న తాజా చిత్రాల తాలూకు కొత్త లుక్స్‌ను విడుదల చేశారు. 'గుంటూరు కారం' చిత్రంలో మహేష్‌బాబుతో జోడీ కడుతున్నది.

మిల్కీబ్యూటీ బాయ్ ఫ్రెండ్

విజయ్ బ్యాగ్రౌండ్ .. అమ్మో తెలిస్తే షాకే..!!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15: తమన్నా.. తాను రిలేషన్లో ఉన్నంటూ.. అనౌన్స్ చేసిన కుర్రాడు ఎవరో కాదు.. మన హైదరాబాద్ పిల్లాడు..! హైదరాబాద్ గల్లీల్లో తిరిగిన పిల్లాడు. తెలుగుతో పాటు.. హైదరాబాదీ ఉర్దూలో చకచకమాట్లాడే కుర్రాడు. ఇక్కడే మన దగ్గరే డిగ్రీ వరకు కూడా చదివారు. కానీ చిన్నప్పటి నుంచి సినిమాల్లో నటించాలనే కోరిక బలంగా ఉండడంతో.. ఆ తరువాతే.. పూణె ఫిల్మ్ ఇనిస్ట్యూట్ లో సీటు సంపాదించి యాక్టింగ్‌లో గ్రాడ్యూయేషన్ పేర్తి చేశారు. ఆ తరువాత కొన్ని రోజులు హైదరాబాద్‌లోనే థియేటర్ ఆర్టిస్టుగా పని చేశారు. ఇక ఆ టైంలోనే అంటే 2008లో షోర్ అనే షార్ట్ ఫిల్మ్‌తో తన యాక్టింగ్ కెరీర్‌ను విజయ్ వర్మ స్టార్ట్ చేశారు. ఆ తరువాత పలు హిందీ సినిమాల్లో యాక్ట్ చేసినప్పటికీ.. అమితాబ్ తాప్సీ సూపర్ హిట్ మూవీ.. పింక్ సినిమాతో యాక్టర్‌గా పాపులారిటీ సంపాదించారు. ఇక ఆ సినిమాలో విజయ్ చేసిన యాక్టింగ్ కారణంగానే తెలుగులో నాని హీరోగా తెరకెక్కిన MCA సినిమాలో విలన్ ఆఫర్ వచ్చేలా చేసుకున్నారు. తన యాక్టింగ్‌తో.. తెలుగు టూ స్టేట్స్ ప్రజలను ఆకట్టుకున్నారు. ఇక తాజాగా కరణ్ జోహార్ డైరెక్షన్లో లస్ట్ స్టోరీ టూ 2 సిరీస్ చేస్తున్నారు విజయ్ వర్మ. ఆ సెట్లోనే తమన్నాతో కలిసి పని చేసి.. అది కాస్తా ప్రేమ వరకు తెచ్చుకున్నారు.

'ఆదిపురుష్'పై డిప్యూటీ సీఎం ట్వీట్..

చిత్రయూనిట్‌కు బెస్ట్ విషెస్..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15: సినీప్రియులంతా ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ఆదిపురుష్. భారీ అంచనాల మధ్య రూపొందించిన ఈ సినిమా రేపు 16న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో ఇప్పటికే దేశవ్యాప్తంగా ఆదిపురుష్ హంగామా మొదలైంది. ఇక తెలుగు రాష్ట్రాల్లో ప్రభాస్ అభిమానులు ర్యాలీలు చేపట్టారు. ఇక ఇప్పటికే థియేటర్లు హౌస్ ఫుల్ అయ్యాయి.. మరికొన్ని గంటల్లో ఈమూవీ విడుదల కాబోతుండగా.. సినీ, రాజకీయ ప్రముఖులంతా చిత్రబృందానికి ఆల్ ది బెస్ట్ చెబుతూ ట్వీట్స్ చేస్తున్నారు. తాజాగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఆదిపురుష్ పై ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. అలాగే మూవీ టీంకి ఆల్ ది బెస్ట్ చెప్పారు. "మర్యాద పురుషోత్తమ ప్రభు శ్రీరాముడి జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఆదిపురుష్' సినిమా కోసం అంతా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అందరిపై ఆ ప్రభు దీవెనలు ఉండాలని కోరుకుంటున్నాను. ఆదిపురుష్ సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను" అంటూ దర్శకనిర్మాతలకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇక ఇప్పటికే ఈ సినిమా అడ్వాన్స్ బుకింగ్స్ మొదలైన సంగతి తెలిసిందే. ఆన్ లైన్ బుకింగ్ పోస్టర్ వేదికగా సినీప్రియులు బుకింగ్స్ చేసుకుండగా..ఇప్పటికే అన్ని థియేటర్లు ఫుల్ అయ్యాయి.

చూసి మురవాలె.....

గ్లామర్‌కు మారు పేరేమో... .. కళ్లతోనే పోరగాళ్ల మనసు దోచేస్తున్న మాళవిక..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15: సౌత్ హీరోయినే అయినా గ్లామర్ విషయంలో నార్త్ బ్యూటీస్‌కు కూడా పోటీ ఇచ్చే అందాల భామ మాళవిక మోహనన్. కెరీర్‌లో బిగ్ సక్సెస్‌లు లేకపోయినా... ఫిలిం సర్కిల్స్‌లో ఈ బ్యూటీ పేరు గట్టిగానే వినిపిస్తుంటుంది. సోషల్ మీడియాలో హీట్ పెంచే ఫోటో షూట్స్‌తో హల్ చల్ చేస్తుంది ఈ బ్యూటీ. హీరోయిన్‌గా కన్నా ఇన్‌స్టా స్టార్ గానే ఎక్కువ పాపులర్. మాస్టర్, మారన్ లాంటి సినిమాల్లో స్టార్ హీరోల సరసన నటించినా... మాళవికకు పెద్దగా గుర్తింపు రాలేదు. ప్రస్తుతం ప్రభాస్ - మారుతీ మూవీలో హీరోయిన్ గా నటిస్తుంది ఈ చిన్నది.

గ్రాండ్‌గా ప్రారంభమైన

AAA సినిమాస్..

అల్లు అర్జున్ రాకతో దద్దరిల్లిన అమీర్‌పేట్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15: ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ థియేటర్ ప్రారంభం అయ్యింది. పాన్ ఇండియా స్టార్ గా రాణిస్తున్న అల్లు అర్జున్ తాజాగా థియేటర్స్ బిజినెస్ లోకి అడుగుపెట్టరు. ఏషియన్ థియేటర్స్‌తో కలిసి అల్లు అర్జున్ హైదరాబాద్ ఓ మల్టిపెక్స్ స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. ట్రిపుల్ ఏ సినిమాస్ అనే పేరుతో ఈ థియేటర్ ను ప్రారంభించారు బన్నీ. ఈ థియేటర్ ఓపినింగ్ నేడు జరిగింది. అమీర్ పేట్ లోని సత్యం థియేటర్ ను మరమత్తులు చేసి అదిరిపోయే మల్టీప్లెక్స్ గా మార్చారు. ఈ ప్రారంభోత్సవం ఇయ్యాల సందడిగా జరిగింది. మన భాషలో చెప్పాలంటే.. అమీర్ పేట్ ఊగిపోయింది. కాదు కాదు.. దద్దరిల్లిపోయింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నినాదాలతో.. డాల్బీ రేంజ్ రీసౌండ్ చేసింది. కొట్టొచ్చినట్టు.. అందరూ షాకయ్యేట్టు.. టాలీవుడ్ గడ్డపై బన్నీ మేనియా ఏంటో.. మరో సారి తెలిసేలా చేసింది.
ఎప్పుడూ స్టూడెంట్స్‌తో.. సాఫ్ట్ వేర్ ఎంప్లాయిస్‌తో.. కళకళలాడుతూ ఉండే.. అమీర్ పేట్.. తాజాగా బన్నీ ఫ్యాన్స్ తో నిండిపోయింది. తన ట్రిపుల్ ఏ సినిమాస్ ప్రారంభోత్సవం సందర్భంగా.. బన్నీ రాక తెలుసుకున్న జనం తండోపతండోలుగా వచ్చారు. బన్నీని చూసేందుకు ఫోటోలు తీసుకునేందుకు.. వీడియోలు రికార్డ్ చేసేందుకు ఫ్యాన్స్ పెద్ద ఎత్తున ఎగబడ్డారు. ట్రిపుల్ ఏ సినిమాస్ ఆదిపురుష్ సినిమాతో ప్రారంభం కానుంది. రేపు జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతున్న ఆదిపురుష్ సినిమాతో అల్లు అర్జున్ థియేటర్ ప్రారంభం కానుంది.

వెన్నెలే వెంట పడేలా...

తాజా ఫోటోలలో వెన్నెలలా మెరిసిపోతున్న ప్రణీత..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15: అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులు మనసు దోచుకున్న అందాల నటి ప్రణీత. ఏం పిల్లో.. ఏం పిల్లడో సినిమాతో తెలుగు సినీ పరిశ్రమకు పరిచయమైన ఈ కన్నడ నటి పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన అత్తారింటికి దారేది సినిమాతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరయ్యారు. తర్వాత జూనియర్ ఎన్టీఆర్ రభస చిత్రంలో సెకండ్ హీరోయిన్‌గా కనిపించింది. తర్వాత రామ్ హలో గురు ప్రేమకోసమే చిత్రంలో నటించి మెప్పించింది. చివరిగా తెలుగులో ఎన్టీఆర్ బయోపిక్ లో కృష్ణ కుమారి పాత్రలో నటించింది ఈ భామ.

అద్దమే మురిసింది..... పట్టుచీరలో మహారాణిలా నందిత..

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15:
నందిత శ్వేత.. నిఖిల్ నటించిన ఎక్కడికిపోతావు చిన్నవాడా సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. హీరోయిన్ గా పలు సినిమాల్లో మెప్పించిన నందిత శ్వేతా మెయిన్ హీరోయిన్ కంటే సెకండ్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది. కెరీర్ మొదట్లో కాస్త పద్దతిగానే కనిపించిన ఈ భామ.. ఇప్పుడు మాత్రం అందాలతో రెచ్చిపోతుంది. తాజాగా నందిత అందమైన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

బాలయ్యకు నచ్చితే అంతే...

ట్రావెల్ ఫ్రెండ్ గృహప్రవేశానికి వెళ్లి సర్‌ప్రైజ్

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15: ఒకప్పుడు అమ్మో బాలయ్య అనేవారు. ఇప్పుడు అందరూ వెన్నలాంటి మనసు మా బాలయ్యది అంటున్నారు. అవును.. అప్పటివరకు విపరీతమైన కోపం ఉన్న వ్యక్తిగా బాలయ్యను ప్రొజెక్ట్ అయ్యారు. కానీ అన్‌స్టాపబుల్ షోతో ఆయన అసలు మనసు ఏంటో జనాలకు తెలిసింది. ఆయనది చిన్న పిల్లాడి లాంటి మనస్తత్వం అని అర్థమైపోయింది. బాలయ్య చాలా ఫ్యూర్ అని, మాస్క్ ఉండదని ఎప్పటి నుంచో ఇండస్ట్రీ జనాలు ఎప్పటినుంచో చెబుతూనే ఉన్నారు. బయటివాళ్లకు అర్థమవ్వడానికి ఇంతకాలం పట్టింది. ఇక బాలయ్య.. రిచ్, పూర్ అని తేడా ఉండదు. అందరినీ ఒకేలా చూస్తారు. ప్రజంట్ సినిమా షూటింగ్స్‌తో ఫుల్ బిజీగా ఉన్న బాలయ్య విమానంలో పరిచయమైన వ్యక్తి.. ఇంటి గృహాప్రవేశానికి వెళ్లి.. అతడి కుటుంబాన్ని.. ఆ ప్రాంతంలోని జనాన్ని ఆశ్చర్యపరిచారు. తనకు ఓ మనిషి నచ్చితే.. ఎంత వరకు అయినా వెళ్తానని మరోసారి నిరూపించారు. ఇటీవల విమానంలో వెళ్తుండగా.. హరీష్ వర్మ అనే వ్యక్తిగా బాలయ్యకు పరిచయం అయ్యింది. అలా అప్పుడప్పుడు ఫోన్‌లో మాట్లాడుకునేవారు. అలా మాటల సందర్భంలో తన ఇంటి గృహ ప్రవేశం ఉందని హరీష్.. బాలయ్యకు చెప్పారట. ఆ డేట్ నోట్ చేసుకున్న బాలయ్య.. సరిగ్గా గృహప్రవేవం రోజు అక్కడికి వెళ్లి.. తన ట్రావెల్ ఫ్రెండ్‌ను ఆశ్చర్యపరిచాడు. ప్రజంట్ ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ సర్కులేట్ అవుతున్నాయి.



చీర కట్టులో అందం.. ఈమెకే సొంతమేమో..?

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూన్ 15: మృణాళిని రవి... సోషల్ మీడియాలో డబ్‌స్మాష్‌తో వీడియోలు చేసి.. రాత్రికి రాత్రే సెలబ్రిటీ స్టేటస్ అందుకుంటున్నది ఈ తమిళ భామ. తమిళ నాడుకు చెందిన మృణాళిని సోషల్ మీడియాలో వీడియోలను పోస్ట్ చేస్తూ.. తమిళ నాట ఫుల్ పాపులారిటీ సంపాదించింది. ప్రస్తుతం పలు సిన్మాల్లో ఈ నటి బిజీగా ఉంది.

Published by: Rathnasri Latha on Behale of RRR Media Patel Nagar chowrasta.. Amberpet.. Hyderabad.. Telangana. 500013 cell: 888643 1510, 9949 152838